# RAF SECTOR
## NEWS CLIP
24/03/19

**TO SERVE HUMANITY WITH SENSITIVE POLICING**

**Dainik Jagran (Meerut,UP.)**

# आरएएफ के चतुर्थ श्रेणी कर्मचारी ने लगाई फांसी

जासं, मेरठ : रैपिड एक्शन फोर्स (आरएएफ) की 108 बटालियन के प्रशिक्षण केंद्र रेपो में गुरुवार रात चतुर्थ श्रेणी कर्मचारी ने फांसी लगाकर जान दे दी। घटना के पीछे कई वजह सामने आ रही हैं। इनकी जांच की जा रही है।

रेपो में कई माह से 194 बटालियन की एक कंपनी ठहरी हुई है। इसमें राधेश्याम (39) पुत्र रामगोपाल निवासी गांव अडरेपुर्वा थाना रूरा कानपुर देहात चतुर्थ श्रेणी कर्मचारी थे। दुल्हैंडी पर दिन में घरवालों की उनसे फोन पर कई बार बात हुई थी, लेकिन शाम से उन्होंने कॉल रिसीव करना बंद कर दिया था। इसके बाद परिजनों ने उनके साथियों के पास भी कॉल की। वह साफ-सफाई करने के बाद सोने चला गया था। शुक्रवार तड़के किसी जवान की नींद खुली और वह बाहर निकल आया। उसने देखा कि राधेश्याम का शव रेपो स्टोर पर एक खिड़की में फांसी के फंदे पर लटका था। आनन-फानन में जवानों ने शव नीचे उतारा और उच्चाधिकारियों को सूचना दी। आरएएफ अधिकारियों की सूचना पर टीपीनगर इंस्पेक्टर प्रमोद कुमार गौतम पहुंचे। इंस्पेक्टर ने बताया कि घटना के पीछे घरेलू कलह सामने आ रही है। दूसरी ओर कुछ लोग छुट्टी न मिलना भी वजह बता रहे हैं। हालांकि, आरएएफ अधिकारी इस पर कुछ भी बोलने को तैयार नहीं हैं। पुलि[illegible] कानपुर से मेरठ पहुंचे।

### होली पर घर आना था पर आई मौत की खबर

जासं, कानपुर देहात : फोन पर हुई बातचीत में पिता ने बताया कि बेटे को होली पर छुट्टी में आना था, किन्हीं कारणवश नहीं आ सका। सुबह आरएफ की ओर से फोन आया कि राधेश्याम ने खुदकशी कर ली। पिता, मां, पत्नी के अलावा बेटी आकांक्षा, नेहा, नैंसी व पुत्र शिवम मेरठ के लिए रवाना हो गए। बताते हैं कि राधेश्याम के छोटे भाई राजेश ने भी दो साल पहले सिकंदराबाद में फांसी के फंदे पर लटककर जान दे दी थी।

Hindustan (Phaphamau,UP.)

# आरएएफ के जवानों ने विश्व जल दिवस मनाया

**फाफामऊ।** शांतिपुरम स्थित 101 बटालियन द्रुत कार्य बल के जवानों ने शनिवार को मलाक हरहर गांव में ही विश्व जल दिवस के अवसर पर जल संरक्षण पर सेमिनार का आयोजन किया। कार्यक्रम में जल संरक्षण पर वाहिनी के जवानों को जागरूक किया गया। वाहिनी के कमांडेंट आरके निगम ने जीवन में जल की उपयोगिता पर चर्चा की और जल को बर्बाद न करने की अपील की। सुनीता निगम ने मलाक हरहर गांव के स्कूल के बच्चों के साथ जल संरक्षण रैली निकाल कर गांव के लोगों को जागरूक किया। जल बचाओ जीवन बचाओ का नारा देते हुए गांव की सड़क, नालियों को साफ रखने का संदेश दिया गया। इस दौरान ग्राम प्रधान अनीता उपाध्याय, हरि शंकर उपाध्याय, विमला देवी, गरिमा मलहोत्रा, उप कमांडेंट तुलसी डुंगियाल सहित अन्य उपस्थित रहे।




आरएएफ ने फाफामऊ में निकाली जागरूकता रैली।

Eenadu (Nagri,AP.)

# ఓటు వేయండి



కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

వల్లూరు, మార్చి 23 : జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లు తమ ఓట్లను నిర్భయంగా వేసేలా ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు అన్ని రకాల ఏర్పాట్లను చేశామని రూరల్ సీఐ నాయకుల నారాయణ అన్నారు. శనివారం మండల పరిధిలోని పైడికాల్వ, పెద్దపుత్త, కొప్పోలు, దుగ్గాయపల్లె గ్రామాల్లో పోలీసులు కవాతు నిర్వహించారు. ఎక్కడైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకుని రావాలన్నారు. వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. అనంతరం ఓటర్లను చైతన్యపరిచారు. వీరి వెంట ఎస్ఐ శ్రీనివాసులు,

**Andhra Jyoti (Kadapa,AP.)**

# సమస్యాత్మకంపై డేగకన్ను

**సత్యవేడు , మార్చి21 (ప్రభన్యూస్)**

సత్యవేడు నియోజకవర్గం ఎన్నికలు పూర్తిస్థాయిలో ప్రశాంతంగా నిర్వహించేలా పోలీసులు , అదికారులు పటిష్ట చర్యలు చేపడుతున్నారు. ఈ నేపధ్యంలో నియొజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలపై విచారణ చేసి ,పలు పోలింగ్‌స్టేషన్ పరిశీలించారు. గత ఎన్నికల సమయంలో తలెత్తిన సంఘటనలు , ఎక్కువ శాతం పోలైన ఓట్లను పరిగణనలోకి తీసుకుని సమస్యాత్మకమైన పోలింగ్‌కేంద్రాలపై అధికారులు దృష్టిసారించారు. నియోజకవర్గంలో సత్యవేడు , నాగలాపురం , పిచ్చాటూరు , నారయణవనం , కెవిబిపురం , బుచ్చినాయుడు కండ్రిగ , వరదయ్యపాళ్యం మండలాల్లో 659 గ్రామలు ఉండాగా వీటిలో 279 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. అమ్దులో సమస్యాత్మమైనవి 9 కేంద్రాలు గుర్తించారు.

**సమస్యాత్మకమైన కేంద్రాలఎలా గుర్తిస్తారంటే..?**

గత ఎన్నికల కేంద్రంలో చోటుచేసుకున్న సంఘటనలతో పాటు ఇతర అంశాలను పరిగణలోకి తీసుకుని సమస్యాత్మకమైన కేంద్రాల ను అధికారుల గుర్తిస్తారు. ఏ పోలింగ్ కేంద్రంలో అయితే గత ఎన్నికల్లో 90 శాతం పైగా పోలింగ్ జరిగి పోలైన ఓట్లలో ఒకే అభ్యర్ధికి 75 శాతం ఓట్లు వచ్చినా , అదేవిధంగా ఒక పోలింగ్‌స్టేషన్ పరిధిలో ఓటర్లు ప్రభావితం చేసే సంఘటనలు చోటుచేసుకుంటున్నా ఆ కేంద్రాన్ని సమస్యాత్మక కేంద్రాంగా గుర్తిస్తారు.



సత్యవేడు పట్టణంలో కవాతు నిర్వహిస్తున్న పోలీసు, ప్రత్యేక బృందాలు


**పోలీసు ,ప్రత్యేక బృందాల కవాతు**

ఎన్నికలు సమీపిస్తున్న వేల సత్యవేడులో పోలీస్ ,ప్రత్యేక బృందాలు గురువారం సత్యవేడు పట్టణం పుర వీధుల్లో కవాతు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా సీఐ రాజేంద్ర ప్రసాద్ మాట్లడుతూ ఎన్నికలు ప్రశాంత వాతవరణంలో నిర్వహించడం లక్ష్యం అన్నారు. ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకూడుదని తెలిపారు.నిర్భయంగా ఓటు ప్రతి ఒక్కరు వేయాలని సూచించారు. ఎక్కడ ఏటువంటి అవంచానీయ సంఘటనలు పాల్పడిన వారిపై చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ సౌమ్యలత , కోయంభత్తూరు నుండి సీఆర్పీ బృందాలు పాల్గొన్నారు.

CamScanner

# నాగలాపురంలో పోలీసుల కవాతు

నాగలాపురం, మార్చి 21: రానున్న ఎన్నికల నేపథ్యంలో మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకూడదని గురువారం నాగలాపురం ఎస్ఐ సురేష్‌బాబు ఆధ్వర్యంలో సీఆర్‌సీ బలగాలతో బజారువీధిలో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సురేష్‌బాబు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఎవరూ గుంపులుగుంపులుగా కూడి ఉండకూడదన్నారు. రాజకీయ పార్టీ నాయకులు కూడా అనుమతిలేకుండా ప్రచారాలు, మైకొసెట్‌లు చేస్తే చర్యలు తప్పవన్నారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు కూడా ఓటర్లను భయాందోళనలకు గురిచేస్తే కూడా చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.



## Andhra Jyoti (Kadapa,AP.)

# పోలీసు బలగాలచే కవాతు ప్రదర్శన


నాగలాపురం, మార్చి 21, (ప్రభన్యూస్) మండల కేంద్రమైన నాగలాపురంలో రాబోయే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి గురువారం పుత్తూరు డిఎస్పి సౌమ్యలత ఆధ్వర్యంలో పోలీసులు నాగలాపురం బజారు వీధుల్లో కవాతు నిర్వహించారు. నాగలాపురం పోలీస్ స్టేషన్ నుంచి బజారు వీధి, ఆర్టీసి బస్టాండ్, వికెఎం వీధి, రెడ్డి వీధుల్లో సుమారు వంద మంది పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి సౌమ్యలత మాట్లాడుతూ జరగబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్భయంగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యవేడు సిఐ రాజేంద్ర ప్రసాద్, మార్కాపురం, ఎస్ఐ సురేష్ బాబు, హెడ్ కానిస్టేబుల్ వెంకటరమణ నాయుడు, కానిస్టేబుల్ చెల్లయ్య, గంగాధరం తదితరులు పాల్గొన్నారు.



కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

## Eenadu (Nagri,AP.)

# నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోండి



సదుం, సోమల మండలాల్లో ఆర్‌పీఎఫ్, పోలీసు సిబ్బంది కవాతు నిర్వహిస్తున్న దృశ్యం

సదుం, మార్చి 21(ప్రభ న్యూస్): మండలంలోని సదుం, సోమల ఎస్సైలు నరేష్, శ్రీనివా సులు వారి ఆధ్వర్యంలో బూరగమంద, ఎర్రాతివారిపల్లె, ఏలమంద మరియు సోమల మండలంలోని పెద్ద ఉప్పరపల్లె, నంజంపేట కందూరు పరిసర ప్రాంతాలలో స్తానిక సిబ్బందితో పాటు ఆర్‌పీఎఫ్ సిబ్బంది సుమారు 100 మంది వరకు అసిస్టెంటు కమాండర్ వెంకటేశ్వర్లు ఆదేశం మేరకు కవాతు నిర్వహించారు,. ఈసందర్భంగా ఎస్సై నరేష్ మాట్లాడుతూ ప్రజలు అందరూ నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎక్కడైనా అసాంఘిక శక్తులు ఏవైనా అడ్డంకులు కనిపిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడునని , కొన్ని సమశ్యాత్మకమైన ప్రాంతాలను గుర్తించడం జరిగిందన్నారు ప్రజలందరూ ఈఎన్నికలను ప్రశాంత వాతావరనంలో నిర్వహించడానికి సహకరించాలని అన్నారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజలు, రాజకీయ నాయకులు. అందరూ అధికారులకు సహకరించాలని కోరారు.

Scanned with CamScanner

**Eenadu (Nagri,AP.)**

# పలుచోట్ల పోలీసుల కవాతు



నాగలాపురం బజారు వీధుల్లో కవాతు చేస్తున్న పోలీసులు

నాగలాపురం, మార్చి 21: నాగలాపురంలో గురువారం పోలీసులు కవాత్తు నిర్వహించారు. జరుగనున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా పుత్తూరు డీఎస్పీ సౌమ్యలత ఆధ్వర్యంలో సుమారు 100 మంది పోలీసులు నాగలాపురం పోలీస్ స్టేషన్ నుంచి బజారు వీధి, ఆర్టీసీ బస్టాండు, వీకేఎం వీధి, రెడ్డి వీధుల్లో కవాతు జరిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సత్యవేడు సిఐ రాజేంద్ర ప్రసాద్, ఎస్ఐ సురేష్‌బాబు, హెడ్‌కానిస్టేబుల్ వెంకటరమణ నాయుడు, చెల్లయ్య, గంగాధరం తదితరులు పాల్గొన్నారు.

**సత్యవేడు:** అసాంఘీక శక్తుల కార్యకలాపాలకు ఆస్కారం లేకుండా పోలీసు అధికారులు గటి భద్రత చర్యలు తీసుకుంటున్నారు. నిఘా చర్యలు ముమ్మరం చేస్తున్నారు. ఈ క్రమంలో గురువారం సాయంత్రం పట్టణంలో డీఎస్పీ సౌమ్యలత ఆధ్వర్యంలో భద్రతా బలగాలు కవాతు నిర్వహించాయి స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుండి పట్టణంలో పలుప్రాంతాల్లో సాయుధ దళాలు సుమారు 100 మంది కవాతులో పాల్గొన్నారు.

**బుచ్చినాయుడుకండ్రిగ:** బీఎన్ కం డ్రిగ మండలంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా బీఎన్‌కండ్రిగ సీఐ మధుసూదన్‌రావు ఆధ్వర్యంలో పోలీసు కవాతును గురువారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామ్‌మోహన్ మాట్లాడుతూ మండలాల్లో జరిగే ఎన్నికల నిమిత్తం సీఐఎస్ఎఫ్ 40మంది సిబ్బందిని అర్బన్ ఎస్పీ కేటాయించడం జరిగిందన్నారు. వీరిచే మండలంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు ఎస్ఐ సుధాకర్ పాల్గొన్నారు.

# Photos of Deployment/ Fam-Ex Of RAF









**सी0आर0पी0एफ0 सदा अजेय, भारत माता की जय।**